హైదరాబాద్ వార్త



# టీనేజ్..డ్యామేజీ

**-పదిలోనే పబ్‌వైపు పరుగులు -విద్యార్థి దశలోనే మద్యానికి బానిస**
**-పబ్‌లకు వెళ్ళేవారిలో మైనర్లే ఎక్కువ**
**- తల్లిదండ్రులు మేల్కొనపోతే పెనుప్రమాదమే..**

**హైదరాబాద్,డిసెంబరు 15,ప్రభాతవార్త:**
మద్యం మత్తులో బాల్యం చితికిపోతుంది.. కేవలం యువకులు, ఆపైబడిన వయసున్న వారే మద్యానికి బానిసలయ్యారనే పరిస్థితులు నేడు మారిపోయాయి. మందు తాగడం ఓ హాబీగా తయారైంది. ఇద్దరుకలిస్తే సిగరేట్.. నలుగురు కలిస్తే మందు అన్నట్లు ఉంది ప్రస్తుత పరిస్థితి. అయితే ఈవ్యసనమనే జాడ్యం పాఠశాలవిద్యార్థులకు కూడా అంటుకోవడమే ప్రస్తుతం నగరాన్ని వణికింపజేస్తున్న పరిణామం.విదేశీ అలవాట్లను ఒకరిని చూసి మరోకరు నేర్చుకుంటున్నారు. పాశ్చాత్త దేశాల సంప్రదాయాలు చాలా వరకు మనదేశ యువతను పెడదారి పట్టిస్తున్నాయనడంలో ఎటువంటి సందేహం లేదు.

### విద్యార్థిదశలోనే పబ్‌ల వెంట....



చక్కగా చదువుకోవాల్సిన వయస్సులో కాక్ టెయిల్ రుచి చూస్తూ పబ్‌ల వెంట తిరుగుతున్నారు మైనర్లు. ఈ సంస్కృతి నగరాల్లో విపరీతంగా పెరిగిపోయింది.తల్లిదండ్రులు తమ పనుల్లో బిజీగా ఉండటం, పిల్లలు అడిగినంతా పాకెట్‌మనీ ఇవ్వడం, వారు ఎప్పుడు ఇంటికి వస్తున్నారో.. ఎక్కడికి వెళ్తున్నారో తెలుసుకునే పరిస్థితుల్లో తల్లిదండ్రులు లేకపోడంతో ఈపరిస్థితి నెలకొంటుంది. ఇటీవల నగరంలో ఎక్సైజ్ అధికారులు దాడులు జరిపినప్పుడు ఓపబ్‌లో సగానికిపైగా మైనర్లు అక్కడి నుండి పారిపోయారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకో వచ్చు. ముఖ్యంగా ముంబై, బెంగళూర్, హైద రాబాద్ సిటీల్లో బాలుడి చేతిలో బీరుబాటిళ్ళు కామన్ అయిపోతున్నాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ చెబుతోంది. బీరు బాటిళ్ళు పట్టుకునే టీనేజర్ల సంఖ్య రోజురోజుకీ పెరిగి పోతుందని ఆందోళన వ్యక్తం చేసోంది. ఇక న్యూఇయర్, బర్త్‌డే పార్టీలు వస్తే చాలు ఆరోజు డబుల్ ధమాఖానే అంటున్నారు టీనేజర్లు. మరింత ఆందోళన కలిగించే అంశం ఏమిటంటే ..అబ్బాయిలే కాదు అమ్మాయిలు కూడా మద్యం సేవించడం. ప్రపంచ ఆరోగ్య సంస్థ( డబ్ల్యు హెచ్‌ఒ) లెక్కల ప్రకారం దేశంలో 15ఏళ్ల వయస్సు70శాతం మంది బాలబాలికలు ఇప్పటికే లిక్కర్ టేస్ట్ చూశారని చెబుతుంది. గడిచిన 20సం వత్సరాల్లో ఇండియాలో మద్యం వినియోగం 55శాతం పెరిగిందని తెలిపింది. లిక్కర్ టేస్ట్ చూసే వయస్సుకూడా తగ్గిందని పారిస్‌కు చెందిన ఆర్గనైజేషన్ ఫర్ ఎకనామిక్ కో-ఆపరేషన్ అండ్ డెవలప్‌మెంట్ నివేదిక స్పష్టం చేసోంది. హైదరాబాద్‌తో పాటు బెంగళూర్,చెన్నై, ముంబై,గోవా, ఛండీఘర్,ఢిల్లీ లలో 14ఏళ్ల దాటిన చిన్నారులు ఆల్కహాల్ రుచి సూస్తున్న ట్లు తెలిపారు. ఇందులో ఎక్కువగా బాలురు ఉన్నారని తెలిపారు. ఈపిల్లలు ఎప్పుడెప్పుడు మందు కొట్టేది కూడా తెలియజేశారు. చిరాగ్గా ఉన్నప్పుడు, అప్‌సెట్ అయినప్పుడు మందు కొడతారని 52శాతం టీనేషర్లు ఓపెన్‌గానే చెప్పేసున్నట్లు నివేదికలో వెల్లడించారు. 2శాతం మందయితే ఏపనిలేక బోర్ కొట్టిన ప్పుడు తాగుతున్నట్లు నివేదికలో వెల్లడైంది. అన్నింటి కంటే డేంజర్ విషయం ఏంటంటే కేవలం కిక్‌కో సమే 47శాతం టీనేజర్లు మందు కొడుతున్నట్లు సమా చారం.డబ్బులు ఎలా అని అడిగితే పాకెట్ మనీ అని చెబుతున్నారు. ఒక న్యూఇయర్, బర్త్‌డే పార్టీకే ఒక్కో టీనేజర్ రూ. 2వేల నుండి 10వేల రూపాయల ఖర్చు చేస్తు న్నట్లు సర్వేలో స్పష్టం అయ్యింది. చిన్న వయస్సులో మద్యం తాగటం వల్ల మెదడు పనితీరు,అభివృద్ధిపై తీవ్ర ప్రభావం పడుతుందని డాక్టర్లు చెబుతూన్నారు.

### తల్లిదండ్రుల నిర్లక్ష్యమే పిల్లలకు శాపం...

మద్యానికి బానిసయ్యే బానిసయ్యే వారిలో ఇంటికి దూరంగా.. ఒంటరిగా ఉంటూ దూర ప్రాంతా ల్లో చదువుకునేవారు కొందరైతే... తల్లి దండ్రల వద్ద ఉండి కూడా పెడదారి పడుతున్నవారు మరికొందరు.. పాశ్చాత్య దేశాల్లో చదువుకొని భిన్న సంస్కృతుల్లో పెరుగుతుండటంతో యువతుల్లో సైతం మద్యపానం, ధూమపానం పట్ల గతంలో ఉన్న కట్టు బాట్లు సడలుతున్నాయి. విదేశాలు ఇతర రాష్ట్రాలకు చెందిన వేలాది మంది యువతీ, యువకులు తెలుగురాష్ట్రాల్లో ఉద్యోగాలు చేస్తున్నారు. లక్షలాది మంది తెలుగు యువతీయువకులు మద్రాస్,బెంగళూర్,ముంబాయి, పూణే వంటి నగరాల్లో ఉద్యోగాలు చేస్తున్నారు. ఇంటికి దూరంగా ఉంటూ హాస్ట ళ్లలో ఉంటున్నారు. అమ్మానా న్నలకు, ఇరుగుపొరుగు వారికి ఎవరికీ తెలు స్తుందేమోనన్న భయం లేకపోవ డంతో వాటికి ఆకర్షితులైన కొంత మంది అమ్మాయిలుకూడా వాటిని రుచి చూస్తున్నారు. మరికొందరు వీకెండ్ పార్టీలకు వెళ్ళినప్పుడు స్నేహితుల ఒత్తి డి మేరకు మద్యానికి అలవాటు పడుతున్నారు. తల్లిదండ్రులకు దూరంగా ఉండటం దిగులు, పనివత్తిడి నుండి ఉపశమనం పొందటానికే మద్యపానా నికి అలవాటు పడుతున్నట్లు మానసిక వైద్య నిపుణులు తెలుపుతున్నారు.



## పేటెంట్ హక్కులపై అవగాహన పెంపొందించుకోవాలి

**-జేఎన్టీయూ వైస్ ఛాన్సలర్ నర్సింహారెడ్డి**



విద్యార్థులు తయారు చేసిన ఉత్పాదనల గురించి తెలుసుంటున్న విసి నర్సింహారెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 15,ప్రభాతవార్త:**
సృజనాత్మకతతో నూతన పరిశోధనలు చేస్తూ ఆధునిక ఉత్పత్తులను రూపొందిస్తున్న వారు పేటెంట్ హక్కులపూ అవగాహాన పెంపొందించుకోవాలని జేఎన్టీయూ వైస్ ఛాన్సలర్ కట్ట నర్సింహ్మారెడ్డి పేర్కొన్నారు. గురువారం ఖైతరాబాద్‌లోని విశేశ్వరయ్య భవన్‌లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఇనిస్టిట్యూట్ ఫర్ అకాడమిక్ ఎక్సలెన్స్ సంస్థ ఏర్పాటు చేసిన ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ (ఐపీఆర్)పై నిర్వహించిన రెండు రోజుల సదస్సును ఆయన ముఖ్యఅతిధిగా హాజరై ప్రారంభించారు. ఈసందర్భంగా భారత ప్రభుత్వం పేటెంట్స్ అండ్ డిజైన్స్ చెన్నై కార్యాలయ అసిస్టెంట్ కంట్రోలర్ వరప్రసాద్‌తో కలిసి ఆయన మాట్లాడారు. ఎంతో మేదోశక్తి ఉపయోగించి ఉత్పత్తులను రూపొందిస్తున్నవారు వాటిపై పేటెంట్స్ పొందే విధానాన్ని తెలుసుకోకపోవడంతో ఇబ్బందులు ఎదర్కొంటున్నారని అన్నారు. ఈనేపథ్యంలో ఐఏఇ రెండు రోజుల సదస్సు నిర్వహించడం అభినందనీయమన్నారు. దేశయువతలో ప్రతిభ కొదవలేదని వాటిని సక్రమంగా వినియోగించుకుంటే అద్భుతాలు సాదించి తీరే సత్తా మనవద్ద ఉందన్నారు. అనంతరం వివిధ కాలేజీలకు చెందిన విద్యార్థులు రూపొందించిన నూతన ఉత్పాదనలను ఆయన పరిశీలించారు. వాటి వివరాలను విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు. నేడు కొనసాగే సదస్సులో ముఖ్యఅతిధులుగా భారత ప్రభుత్వ ఇన్నోవేషన్ ఫౌండేషన్ డైరెక్టర్ డాక్టర్ విపిన్‌కుమార్, విద్యాశాఖ కమిషనర్ నవీన్‌మిట్టల్ ముఖ్యఅతిధులుగా హాజరవుతారని డైరెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు.

## ఇంటి తలుపు తాళం పగలగొట్టి చోరీ

**అబ్దుల్లాపూర్‌మెట్, డిసెంబరు 15 ప్రభాతవార్త :**
ఇంటికి తాళం వేసి కూకట్‌పల్లిలోని తన కుమార్తె ఇంటికి వెళ్లడంతో గుర్తు తెలియని దుండగులు ఇంట్లో ప్రవేశించి దొంగతనం చేసిన సంఘటన అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఓరుగంటి వేణుగోపాల్ తన భార్యతో కలిసి మంగళవారం కూకట్‌పల్లిలోని తన కుమార్తె ఇంటికి వెళ్లారు. గురువారం ఉదయం వేణుగోపాల్ ఇంటి పక్కన వ్యక్తి ఉదయం వారి ఇంటి వైపు చూడగా ఇంటి తలుపుతాళం పగలగొట్టబడి ఉండడంతో వెంటనే అతనికి ఫోన్ చేసి చెప్పడంతో అతను తన భార్యతో కలిసి ఇంటికి వచ్చి చూడగా అల్మారాలో 17.5 గ్రాముల బంగారం (చెవి మాటిలు, ఇయర్ టాప్స్, ఇయర్ రింగ్స్), 500 గ్రాముల వెండి వస్తువులు, వెండి 4 జతల కాళ్ల పట్టిలు, నగదు రూ.8000/- కనిపించలేదు. గుర్తు తెలియని కొందరు నిందితులు వారు ఇంటిలో లేని సమయంలో ఇంటి తలుపుతాళం పగలగొట్టి ఇంట్లోకి ప్రవేశించి చోరీకి పాల్పడ్డారని వేణుగోపాల్ అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసులకు ఫిర్యాదు చేసారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.



చోరీ ఇంటిని పరిశీలిస్తున్న పోలీసులు

## బాలిక హత్య కేసులో మహిళకు జీవిత కారాగార శిక్ష

**యాకుత్‌పుర,డిసెంబరు 15 ప్రభాతవార్త :** ఆరు సంవత్సరాల బాలికను హత్య చేసిన కేసులో ఓ మహిళకు జీవిత కారాగార శిక్షతో పాటు ఐదు వేల రూపాయల జరిమానాను విధిస్తూ నాంపల్లి మూడవ సెషన్ మెట్రో పాలిటన్ కోర్టు మెజిస్ట్రేట్ టి.అనిత తీర్పు ఇచ్చారని భవానీ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ మహ్మద్ అంజాద్ అలీ తెలిపారు.పాతబస్తీ తలాబ్‌కట్ట ప్రాంతంలో మహ్మద్ ఇస్మైయిల్,అతని సోదరుడు మహ్మద్ అజీంలు నివాసం ఉంటున్నారు.కుటుంబంలోని సభ్యుల మధ్య తరుచుగా వివాదాలు జరుగుతుండేవి.30 -9-2015వ సంవత్సరంలో మహ్మద్ అజీం భార్య అర్షియా బేగం బావ మహ్మద్ ఇస్మైయిల్ కూతరు (6)ను నీటి సంపులో పడి హత్య చేసింది.ఈ కేసులో నింధితురాలు అర్షియా బేగంకు జీవిత కారాగార శిక్షతో పాటు ఐదు వేల రూపాయల జరిమానాను విధిస్తూ నాంపల్లి మూడవ సెషన్ మెట్రో పాలిటన్ కోర్టు మెజిస్ట్రేట్ టి.అనిత తీర్పు ఇచ్చారని ఇన్‌స్పెక్టర్ మహ్మద్ అంజాద్ అలీ తెలిపారు.

### 25న అయ్యప్ప పడిపూజను విజయవంతం చేయాలి : జంపనప్రతాప్

**కంటోన్మెంట్,డిసెంబర్ 15 ప్రభాతవార్త:** కంటోన్మెంట్ 3వ వార్డు మట్‌పోర్ట్ సుల్కమ్‌తమ్మ దేవాలయంలో గురువారం అయ్యప్ప సస్వాముల సన్నిదానంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ నెల 25న జరిగే మహా పడిపూజ బారీ ఎత్తున నిర్వహించేందుకు అయ్యప్ప స్వాములతో వివరాలు అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో గురుస్వాములు మద్దెల యాదగిరి, వెంకటేశ్, బాల్‌రాజ్, రెడ్డి, శ్రీనివాస్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

### క్రీడాకారులకు ఉద్యోగాలలో 10 శాతం రిజర్వేషన్ కల్పించాలి

**చార్మినార్,డిసెంబరు 15 ప్రభాతవార్త :**
తెలంగాణ ప్రభుత్వం క్రీడాకారులకు ఉద్యోగాలలో 10 శాతం రిజర్వేషన్ కల్పించాలని కేజి టూ పిజి స్టూడెంట్స్ అండ్ స్పోర్ట్స్ పేరెంట్స్ కమిటి వ్యవస్థాపక అధ్య క్షులు గడ్డం సత్యనారాయణ అన్నారు.పాతబస్తీ అలె నరే ంద్ర క్రీడా మైదానంలో కేజీ టు పీజీ స్టూడెంట్స్ అండ్ స్పోర్ట్స్ పేరెంట్స్ కమిటి ప్రధాన కార్యదర్శి జె.మాధవరావు ఆధ్వర్యంలో రాష్ట్ర సాయి బాక్సింగ్ గోల్డ్ మెడల్ సాధిం చిన క్రీడాకారులకు సన్మాన కార్యక్రమం జరిగింది.వ్యవస్థాపక అధ్యక్షులు గడ్డం సత్యనారా యణ,ముఖ్య సల హాదారులు బొంగ.శివకుమార్,గణేష్ కేసరి,పహిల్వాన్ గరిగే లవ్ కుమార్‌లు కలిసి బాక్సింగ్ కోచ్‌లు బొల్లారం ఉదయ్ కుమార్, ప్రతాప్ ప్రదీప,సన్మాన గ్రహీతలు గోల్డ్ మెడల్ నర్మద,వైష్ణవి పునీత్ రాణి,మండల వేణు,జి.రమాదేవి,ఎం.రాజులను శాలువ కప్పి సన్మానించా రు.ఈ సందర్బంగా గడ్డం సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలలో విజయం సాధించి కేంద్ర,ఇతర రాష్ట్రాలకు ఎంపికైన క్రీడాకారులకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో ఖర్చును భరించాలని ఆయన కోరారు.కమిటి ఉపాధ్యక్షులు నరేష్ కుమార్,ప్ర ధాన కార్యదర్శి జె.మాధవరావు బి.జగదీష్, కార్యదర్శులు అశుతోష్,జివిఎస్ రామ్ ప్రసాద్,వినయ్ కుమార్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

### శ్రీ పైనీరు ముత్యాలమ్మ దేవాలయం విగ్రహ పునః ప్రతిష్టాపన మహోత్సవం

**చార్మినార్,డిసెంబరు 15 ప్రభాతవార్త :**
పాతబస్తీ దూద్‌బౌలిలోని శ్రీ పైనీరు ముత్యాలమ్మ దేవాలయంలో ఈ నెల 16న విగ్రహ పునః ప్రతిష్టాపన మహోత్సవం అత్యంత వైభవంగా జరుగుతుందని ఆలయం నిర్వాహకులు వెంకటాచలం ముదిరాజ్,డి.ఆనంద్ గుప్త,బలబోజు శ్రీనివాస్ చారిలు వెల్లడించారు.తమిళనాడులోని మధురై ప్రాంతం మహాబలేశ్వరంలో రూపుదిద్దుకున్న శ్రీ పైనీరు ముత్యాలమ్మ వారి విగ్రహాన్ని శ్రీశ్రీ మాతా నిర్మాలానంద యోగ భారతీ విగ్రహ పునః ప్రతిష్టాపన చేయనున్నారని వారు తెలిపారు.16వ తేదీన సకల దేవతల మండప ఆలంకారం,గణపతి హోమం,17వ తేదీన మహా గణపతి పూజ,పుణ్య వాచనం,అఖండ దీపారాధన,18న హోమాలు,యంత్ర ప్రతిష్ట,విగ్రహ ప్రతిష్ట,చండీ హోమంతదితర కార్యక్రమాలు జరుగుతాయని వారు తెలియజేశారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని వారు కోరారు.

### అర్హులందరూ ఓటు హక్కును నమోదు చేయించుకోవాలి : రామకృష్ణారెడ్డి

**నార్సింగి, డిసెంబర్ 15 ప్రభాతవార్త :** అర్హులందరూ ఓటు హక్కును నమోదు చేయించుకోవాలని మణికొండ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కొండకళ్ల రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. గురువారం మణికొండ చిత్రపురి కాలనీలో కొనసాగుతున్న ఓటరు నమోదు కేంద్రాన్ని కౌన్సిలర్ వసంత్ చౌహాన్‌తో కలిసి రామకృష్ణారెడ్డి పరిశీలించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ 18.సంవత్సరాలు నిండిన యువతీ, యువకులంతా విధిగా ఓటరు నమోదు కేంద్రానికి వెళ్లి తమ ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఓటరు కార్డులో ఏమైనా తప్పిదాలున్నా, ఆధార్ కార్డుకు అనుసంధానం చేయాలన్నా, చిరుమానామాలు మార్చుకోవాలన్నా ఇప్పుడు అధికారులు అవకాశం కల్పించారని, ఓటర్లందరూ ఈ అవకాశంను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రపంచంలోనే మన దేశం అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమని, ఇందుకు మనమంతఆ గర్వించాలన్నారు. ప్రజల కోసం, ప్రజల చేత, ప్రజా ప్రతినిధులను ఎన్నుకోవడమే ప్రజాస్వామ్యం మనకిచ్చిన వరమన్నారు. భవిష్యత్తు అంతా యువతరందేనని, యువత పెద్ద ఎత్తున ఓటు హక్కును పొంది, వచ్చే ఎన్నికల్లో తమకు ఇష్టమైన, అందుబాటులో ఉండే నాయకుడిని ఓటు వేసి ప్రజా ప్రతినిధులుగా ఎన్నుకోవాలని రామకృష్ణారెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు సురేఖ గౌడ్, భవాని, కవిత గౌడ్, విజయలక్ష్మీ, చెరుకూరి బాలాజి తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ కానుకలు అందజేత

**యూసుఫ్‌గూడ, డిసెంబర్ 15, ప్రభాతవార్త :** అన్ని మతాలను గౌరవిస్తూ ప్రభుత్వం తరపున అధికారికంగా పండుగలను ఘనంగా జరుపుకోవడం టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి అమలవతుందని ఎర్రగడ్డ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు డి.సంజీవ అన్నారు. గురువారం ఎర్రగడ్డ ఆనంద్‌నగర్‌లో కింగ్ జీజస్ గాస్పేల్ మినిస్ట్రీస్ చర్చి వద్ద క్రిస్మస్ కానుకలను డివిజన్ మాజీ కార్పోరేటర్ మహ్మద్ షరీఫ్ పాల్గొని అంద జేశారు. బిఆర్ఎస్ హైదరాబాద్ అధ్యక్షులు, జూబ్లీహిల్స్ శాసన సభ్యులు మాగంటిగోపినాథ్ ఆదేశాలమేరకు డివిజన్ పరిదిలోని అన్ని చర్చిల క్రైస్తవు లకు కానుకలను అందివ్వడం జరుగుతుందని డివిజన్ అధ్యక్షులు డి.సంజీవ పేర్కొన్నారు. కార్యక్రమంలో పాస్టర్ జి.ఇమ్మానియేల్ మదూర్, గంటా మల్లేష్, ఎమ్‌డి సర్దార్, శ్రీకాంత్, నర్సింహరావు, సయ్యద్‌రసూల్, ముస్తాక్, అహ్మద్, యాదగిరి, సదానంద్, ప్రభాకర్, మహేందర్, రామ్‌చందర్, బాలకృష్ణ, చందు, గోపి, కళ్యాణి, ఉష పాల్గొన్నారు.

## సనత్ నగర్ నియోజకవర్గంలో కనీ,వినీ ఎరుగని రీతిలో అభివృద్ధి చేశాం : మంత్రి తలసాని



బన్సీలాల్‌పేట్ చిదానందం కాలనీలో రూ.31 లక్షల వ్యయంతో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

**కంటోన్మెంట్,డిసెంబర్ 15 ప్రభాతవార్త:**
సనత్ నగర్ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో కనీ,వినీ ఎరుగని రీతిలో అభివృద్ధి జరిపి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు కృషి చేస్తున్నామని రాష్ట్ర పశుసంవర్ధక, సినిమాటోగ్రాఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. గురువారం బన్సీలాల్‌పేట్‌డివిజన్ చిదానందం కాలనీలో రూ.31లక్షల వ్యయంతో చేపట్టనున్న పార్కు అభివృద్ధి నిర్మాణం పనులను తలసాని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, బన్సీలాల్‌పేట్ డివిజన్ కార్పోరేటర్ కురమల హేమలత, పద్మారావు నగర్ బిఆర్ఎస్ ఇన్‌ఛార్జి గుర్రం పవన్‌కుమార్ గౌడ్ లక్ష్మిపతి తదితరులు పాల్గొన్నారు.

## ఓ.యూ ఐసీఎస్ఎస్ఆర్ ఎస్ఆర్సీ డైరెక్టర్‌గా ప్రొ.సుధాకర్‌రెడ్డి



భాద్యతలు స్వీకరిస్తున్న ప్రొ.సుధాకర్‌రెడ్డి

**తార్నాక, డిసెంబర్ 15 ప్రభాతవార్త:**
ఉస్మానియా యూనివర్సిటీలోని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ రీసర్చ్ సదరన్ సెంటర్(ఐసీఎస్ఎస్ఆర్ఎస్ఆర్సి) డైరెక్టర్‌గా ప్రొ.బి.సుధాకర్‌రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు రిజిస్ట్రార్ ప్రొ.లక్ష్మినారాయణ ఉత్తర్వులను జారీ చేశారు. అనంతరం ఇప్పటి వరకు ఇంచార్జి డైరెక్టర్‌గా కూడ వ్యవహరించిన ప్రొ. లక్ష్మినారాయణ నుంచి భాద్యతలు స్వీకరించారు. ఓ.యూ ఎకనామిక్స్ విభాగానికి చెందిన ప్రొ. సుధాకర్‌రెడ్డి 23ఏళ్లుగా భోధన, పరిశోధన రంగాల్లో రాణిస్తున్నారు. ప్రస్తుతం సికింద్రాబాద్‌లోని పీజీ కళాశాల ప్రిన్సిపల్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఈయన రూపొందించిన సుమారు 50 పరిశోధనా పత్రాలను వివిధ జాతీయ, అంతర్జాతీయ సదస్సులో సమర్పించడంతో పాటు ఆరు పుస్తకాలను రచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ సెంటర్‌ను ఉపయోగించుకొని విద్యార్థులు నాణ్యమైన పరిశోధనలు చేయాలని సూచించారు. విద్యార్థులకు తమ సంపూర్ణ సహకారం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా సుధాకర్‌రెడ్డిని పలువురు అధ్యాపకులు, అధికారులు, విద్యార్థులు ఆయనను కలిసి అభినందించారు.

## భగవన్నామ స్మరణతో సర్వ పాపాలు హరించబడతాయి : ప్రకాశ్‌గౌడ్

**- అయ్యప్ప నామస్మరణతో మారుమ్రోగిన బండ్లగూడ జాగీర్**

**నార్సింగి, డిసెంబర్ 15 ప్రభాతవార్త :**
భగవన్నామ స్మరణంతో సర్వ పాపాలు హరించబడుతాయని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పేర్కొన్నారు. బుధవారం రాత్రి బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ చైర్మన్ బుర్ర మహేందర్‌గౌడ్ నిర్వహించిన హరిహార తనయుడు అయ్యప్ప స్వామి మహా పడి పూజ కార్యక్రమం భక్తులను భక్తి సాగరంలో ముంచెత్తింది. ఉదయం నుంచి రాత్రి 10. గంటల వరకు బండ్లగూడ జాగీర్‌లోని వెంకటేశ్వర కాలనీ మొత్తం అయ్యప్ప నామ స్మరణంతో మారుమ్రోగిపోయింది. గణపతి రావు గురుస్వామి, వర ప్రసాద్ గురుస్వామి, భవాని శంకర్ గురుస్వాముల కరకమలములపై ఈ పూజ శాస్త్రోక్తంగా జరిగింది. ఈ సందర్భంగా జై హనుమాన్ భక్త సమాజ్‌కు చెందిన సి.బాబు గురుస్వామిచేత నిర్వహించబడ్డ భజన కార్యక్రమం ఆద్యాంతం భక్తులను అలరించింది. వందలాది మంది అయ్యప్ప మాల ధారులు, భక్తులు ఈ వేడుకలో పాల్గొని లయబద్ధంగా భజన పాటలు ఆలపించారు. ఈ వేడుకలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాలంతో సమానంగా పరుగులు తీస్తున్న నేటి ఆధునిక కాలంలో సైతం యువతరం ఆధ్యాత్మికతకు పెద్దపీఠ వేస్తుండడం, అయ్యప్ప మాలలు ధరిస్తూ, కఠిన నియమాలను పాటిస్తుండడం ఆనందంగా ఉందన్నారు. ఆధ్యాత్మికతలో లభించే ఆనందం, సంతృప్తి అనంతమైందన్నారు. మన సనాతన ధర్మంలోని ప్రతీ ఆచారం, పర్వదినం సర్వ ప్రాణికోటికి మేలు చేసేదిగా ఉంటుందని, ఇందుకు మనం గర్వించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్‌లోని ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, అయ్యప్ప స్వాములు, భక్తజనం పెద్ద ఎత్తున పాల్గొని కలియుగ ప్రత్యక్ష దైవమైన అయ్యప్ప స్వామి కరుణా కటాక్షాలకు పాత్రులయ్యారు.

## క్రిస్మస్ బహుమతులు అందచేసిన ఎమ్మెల్యే మైనంపల్లి

**అల్వాల్, డిసెంబరు 15 ప్రభాతవార్త:**
రాష్ట్రంలో అన్ని వర్గాలు ప్రజలు తమ పండుగులను సంతోషకరంగా జరుపుకోవాలన్నది ప్రభుత్వ ఉద్దేశ్యమని మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు తెలిపారు. గురువారం వెంకటాపురం డివిజన్ పరిధిలోని దినకర్‌నగర్ పీఎస్ మినిస్ట్రీ చర్చి వద్ద స్థానిక కార్పొరేటర్ సబిత అనీల్ కిషోర్‌తో కలిసి ఎమ్మెల్యే క్రిస్మస్ బహుమతులను అందచేశారు. కుల మతాలకు అతీతంగా అందరు ప్రజలు ఒకరి పండుగులు లో ఒకరు పాలు పంచుకునే సాంప్రదాయం కేవలం భారతదేశంలోనే కనపడుతుందని మైనంపల్లి వివరించారు. అనంతరం ఎమ్మెల్యేను చర్చి ప్రతినిధులు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాస్టర్ మృత్యుంజయ పాస్టర్ నోవా పాస్టర్ దినకర్ టిఆర్ఎస్ నేతలు ప్రభాకర్ శివ కుట్టి అనీల్ పెంటన్న ఉదయ లక్ష్మీ సంధ్య పాల్గొన్నారు.

## శ్రీ వారికి గరుడు సేవ

**అల్వాల్, డిసెంబరు 15 ప్రభాతవార్త:**
చారిత్రాత్మకమైన దేవుని అల్వాల్ గుండం బాలాజీ వెంకటేశ్వర స్వామి వారు గురు వారం గరుడ వాహనంపై విహరించారు. బ్రహ్మోత్సవాలులో బాగంగా పండితులు హోమం ఇతర క్రతువులను నిర్వహించడం జరిగింది. గరుడు వాహన సేవలో బాగంగా పుర వీధులులో బాలాజీని భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకున్నారు. స్వామి వారి బ్రహ్మోత్సవాలు శనివారంతో ముగుస్తాయ ని ఆలయ వంశ పారంపర్య ధర్మ కర్త పరాంకుశం మాధవ్ తెలిపారు.

## నీలోఫర్ హస్పిటల్ సూపరింటెండెంట్‌గా డాక్టర్ ఉషారాణి



మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న డాక్టర్ ఉషారాణి.

**మెహిదీపట్నం, డిసెంబర్ 15, ప్రభాతవార్త :**
నీలోఫర్ హస్పిటల్ సూపరిండెంట్‌గా నూతనంగా డాక్టర్ ఉషారాణి నియమితులైనారు. ఈ సంధర్భంగా ఆమె మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

### రైల్వేలో న్యాయమైన కోర్కెలను పరిష్కరించాలి : మర్రి రాఘవయ్య




ఎస్‌సిఆర్ ఎంప్లాయిస్ సంఘ్ సమావేశంలో ప్రసంగిస్తున్న డాక్టర్ మ ర్రి రాఘవయ్య తదితరులు

**కంటోన్మెంట్,డిసెంబర్ 15 ప్రభాతవార్త:**
భారత రైల్వేలో పనిచేస్తున్న కార్మికులు,ఉద్యోగుల న్యాయమైన కోర్కెలు, సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తుందని దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ ఎన్ఎఫ్ఐఆర్ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ మర్రి రాఘయ్య తెలిపారు. గురువారం సికింద్రాబాద్‌లోని ఎస్‌సిఆర్ ఎంప్లాయిస్ సంఘ్ సెంట్రల్ కార్యాలయంలో నిర్వహించిన డెలిగెట్స్ సమావేశానికి ఆయన ముఖ్యఅతిధిగా హాజరై ప్రసంగించారు.రైల్వేలోని వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. ఉద్యోగుల పనిభారాన్ని తగ్గించాలన్నారు. రైల్వే ఉద్యోగుల న్యాయమైన కోర్కెలను పరిష్కరించకపోతే ఆందోళన కార్యక్రమాలు ఉదృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ప్రభాకర్ ఆంద్రూస్, శర్మ, ఎం. భరణి భానుప్రసాద్, రుద్రారెడ్డి, షేక్‌రాహుప్ తదితరులు పాల్గొన్నారు.

## పాటకు జీవం పోసిన దిగ్గజ గాయకుడు ఎస్పీ

**-ఆకృతి-ఎస్‌పి బాలు యూత్ ఐకాన్ అవార్డు శ్రీకృష్ణకు అందజేత**
**-శ్రీకృష్ణకు ఎస్‌పి బాలు పురస్కారం సముచితం**
**-పాటలలో భాషకు పట్టం కట్టిన గాయకుడు ఎస్‌పి బాలు**

**సైఫాబాద్, డిసెంబర్ 15 ప్రభాతవార్త :**
ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యం సినీ రంగానికి పరిచయం అయిన నేటి రోజుననే ఆయన చేతుల్లో గాయకుడిగా రూపుదిద్దుకున్న ప్రముఖ సినీ గాయకుడు శ్రీకృష్ణకు "ఎస్.పి.బాలు యూత్ ఐకాన్ అవార్డు" ఇవ్వడం సముచితంగా ఉందని తెలంగాణ రాష్ట్ర బిసి బిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరనం కృష్ణమోహన్‌రావు అన్నారు. నూటికి నూరు శాతం బాలు చెక్కిన శిల్పం శ్రీకృష్ణ అని అన్నారు. గురువారం హైదర్‌గూడలోని ఎన్.ఎస్.ఎస్.లో ఈ అవార్డు పురస్కార కార్యక్రమం జరిగింది. ఆకృతి సంస్థ అధ్యక్షుడు సుధాకర్ సమన్వయంలో నిర్వహించబడిన కార్యక్రమంలో సినీ దర్శకుడు చంద్రమహేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన అభినందన సభలో ముఖ్య అతిథి డాక్టర్ వకుళాభరణం ప్రసంగిస్తూ, ఎస్.పి.బాలు నిర్వహించిన "పాడాలని ఉంది" కార్యక్రమం ద్వారా గాయకుడిగా పరిచయమైన శ్రీకృష్ణ అనతి కాలంలోనే 400కు పైగా పాటలు పాడే అవకాశం చేజిక్కించుకోవడం గొప్ప విషయమన్నారు. గత 10 ఏళ్లుగా అగ్రతారలు నటిస్తున్న అన్ని చిత్రాలలో నేపథ్య గాయకుడిగా నేటితరం ప్రేక్షకులను అలరిస్తున్న యువ గాయకుడిగా శ్రీకృష్ణ ఎస్‌పి బాలు ఆకృతి పురస్కారంకు పూర్తి అర్హుడు అన్నారు. సినీ దర్శకుడు చంద్రమహేష్ మాట్లాడుతూ, బాలు లేని లోటు తీర్చలేనిది అయినప్పటికి ఆయన బాటలోనే గాయకుడు శ్రీకృష్ణ పాటలు చలనచిత్రాల విజయాల పరంపరలో సింహభాగాన నిలుస్తున్నాయన్నారు. ఆకృతి సుధాకర్ మాట్లాడుతూ, ప్రతి ఏటా ఈ పురస్కారాన్ని ప్రతిభావంతులైన గాయకులకు అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బాలు అభిమానుల పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



బండి సంజయ్‌తో బీజేపీ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ తదితరులు

## బండి సంజయ్ పాదయాత్రలో పాల్గొన్న బిజెపి నేతలు

**మెదక్ అర్బన్, డిసెంబర్ 15 ప్రభాతవార్త:** బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ ఐదవవిడత పాదయాత్రలో భాగంగా గురువారం కరీంనగర్‌లో ఆ పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి నల్లాల విజయ్‌కుమార్, ఉపాధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ ముదిరాజ్ పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సులో ప్రయాణం సురక్షితం : డిపో మేనేజర్



ప్రజల వద్దకు ఆర్టీసీ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు

**పెద్దశంకరంపేట, డిసెంబర్ 15 ప్రభాతవార్త:** ప్రయాణికులు ఆర్టీసీ బస్సులో ప్రయాణించడమే సురక్షితమని నారాయణఖేడ్ డిపో మేనేజర్ మల్లేశయ్య అన్నారు. గురువారం స్థానిక బస్టాండ్‌లో నిర్వహించిన ప్రజల వద్దకు ఆర్టీసీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రయాణికులు ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించవద్దని సూచించారు. ప్రయాణికుల సౌకర్యార్థం సరైన వేళల్లో బస్సులను నడుపుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. పెళ్లిళ్ళ, విహార యాత్రలకు పది శాతం రాయితీపై బస్సులు ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఆర్టీసీ అందిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సర్పంచి సత్యనారాయణ, అసిస్టెంట్ మేనేజర్ ప్రవీణ్ కుమార్, మార్కెటింగ్ అధికారి పాండు, ఆర్టీసీ సిబ్బంది వైద్యనాథ్, శివశంకర్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## రామాయంపేట రెవెన్యూ డివిజన్ సాధనకు...
## ప్రజాప్రతినిధులు కృషిచేయాలని పుష్పాలతో వినతి



ఎంపిపికి పుష్పాలుఅందిస్తున్న రెవెన్యూడివిజన్ సాధనసమితి సభ్యులు

**రామాయంపేట, డిసెంబర్ 15,ప్రభాతవార్త :** రామాయంపేట రెవెన్యూ డివిజన్ సాధనకు ప్రారంభమైన మలిదశ ఉద్యమం రోజురోజుకు ఉధృత మవుతుంది.అందులో భాగంగా గురువారం అఖిలపక్షం ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులకు పుష్పాలను అందిస్తూ ఉద్యమంలోకి రావాలని, రెవెన్యూ డివిజన్ సాధనకు తమ వంతు కృషి చేయాలని కోరారు. స్థానిక ఎంపిపితో పాటు మున్సిపల్ కౌన్సిలర్‌లకు పుష్పాలను ఇచ్చి రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు. అందుకు ప్రజాప్రతినిదులందరూ సానుకూలంగా స్పందించి మేము మా ఎమ్మెల్యేతో పాటు మంత్రి దృష్టికి తీసుకువెళ్లి రెవెన్యూ డివిజన్ సాధనలో బాగంగా మేము కూడా పట్టణ ప్రజలందరితో కలిసి వస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామాయంపేట అఖిలపక్షం కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సమాజానికి ఉపయోగపడే నూతన ఆవిష్కరణలు రూపొందించాలి
### టిహబ్ సిఇఓ రాజెశ్‌కుమార్ అడ్ల



విద్యార్థులతో టిహబ్ సిఇఓ రాజేష్‌కుమార్ అడ్ల తదితరులు

**నర్సాపూర్, డిసెంబర్ 15, ప్రభాతవార్త :** ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థులు సాంకేతిక రంగంలో ప్రజలకు, సమాజానికి ఉపయోగపడే నూతన ఆవిష్కరణలు రూపొందించాలని టిహబ్ సిఇఓ రాజెశ్‌కుమార్ అడ్ల పేర్కొన్నారు. గురువారం నర్సాపూర్ పట్టణ సమీపంలోని బివిఆర్ఐటి ఇంజనీరింగ్ కళాశాలలో ఐటి సిడిసి తెలంగాణ టిహబ్ సౌజన్యంతో ఒక్క రోజు సాంకేతిక సదస్సును నిర్వహించారు.ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హజరైన టిహబ్ సిఇఓ రాజెశ్‌కుమార్ అడ్ల మాట్లాడుతూ నూతన ఆవశ్యకతలను ప్రజలకు అవసరమైన ఆవిష్కరణలు తయారు చేయాలని విద్యార్థులకు సూచించారు.టి హబ్ ద్వార హైద్రాబాద్‌కు ప్రపంచ వ్యాప్తంగా మంచి గుర్తింపు వచ్చిందని గుర్తు చేశారు. ఈమేరకు విద్యార్థులు ప్రజలకు అవసరమయ్యే ఆవిష్కరణలు చేయాలని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో సిఈఓ లు ప్రవీణ్, కోట సుధీర్, టిహబ్ అసోసియేట్స్ చైతన్య, శ్రవణ్, డైరెక్టర్లు మానుష, మారుతి, బివిఆర్ఐటి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మిప్రసాద్, ప్రొఫెసర్లు శ్రీనివాస్‌రావు, చంద్రబాబు. కళాశాల మేనేజర్ బాపిరాజు తదితరులు పాల్గొన్నారు.

## దళితబంధు ఎంపికలో పారదర్శకత ఉండాలి
### -టిపిసిసి ఉపాధ్యక్షులు సంజీవరెడ్డి

**నాగల్‌గిద్ద, డిసెంబరు 15, ప్రభాతవార్త:** దళిత బంధు ఎంపికలో అధికారులు పారదర్శకత పాటించాలని టిపిసిసి ఉపాధ్యక్షులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి సూచించారు. గురువారం మండల కేంద్రమైన నాగల్‌గిద్దలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సంజీవరెడ్డి మాట్లాడుతూ అర్హులైన దళితులందరికి దళిత బంధును అందచేయాలని డిమాండ్ చేశారు. మండలంలోని ఏ గ్రామంలో ఏ దళితుడికి దళిత బంధు అమలు చేశారో తెలపాలని సమాచార హక్కు చట్ట ద్వార మండల పరిషత్ సూప రిండెంట్‌కు వినతి పత్రం అందచేసినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం ఒంటెద్దు పోకడలను మానుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచులు గుండేరావుపాటిల్, అనిల్ పాటిల్, విఠల్‌రావు, పిఎసిఎస్ చైర్మన్ శ్రీకాంత్, నాయకులు సంజీవ్‌పాటిల్, సచిన్ పాటిల్, నర్సు గొండ తదితరులు ఉన్నారు.



విలేఖరులతో మాట్లాడుతున్న టిపిసిసి ఉపాధ్యక్షులు సంజీవరెడ్డి

# ఆర్టిజన్ ఉద్యోగులకు ఎపిఎస్ఇబి సర్వీస్ రూల్స్ వర్తింపచేయాలి
## అధ్యక్షులు నాగరాజు డిమాండ్

**కౌడిపల్లి,, డిసెంబర్ 15, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఆర్టిజన్ ఉద్యోగులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉదో ్యగులు బోర్డు సరీ ్వస్ రూల్స్ వర్తింపచేయాలని నూతనంగా ఎని ్నకైనా ఆర్టిజన్ ఐక్య కార్యచరణ సంస్థ అధ్యక్షులు ఇ.నాగరాజు డిమాండ్ చేశారు. గురు వారం నాడు కౌడిపల్లిలోని 33బై11 కెవిఎ సబ్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన నూతన కార్యవర్గ ఎంపిక సమావేశంలో ఆయన మాట్లాడుతు ఆర్టిజన్ వారి యొక్క అర్హతను బట్టి పదవోన్నతిని కల్పించాలని ఆయన తెలిపారు. నేటికి ఆర్టిజన్ ఉద్యోగుల ప్రొబెషన్ కాలపరిమితి పూర్తైయిన వారిని ఉద్యోగ క్రమబద్ధత చేయలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పర్సనల్ పే స్లీప్‌ను బోసిక్‌లో ఆడ్ చేసి ఆర్టిజన్స్‌కు పిఆర్‌సి అమలు చేయాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఫీస్ రేట్ కార్మికులను 6500 మందిని ఆర్టిజన్‌లుగా గుర్తించాలని ఆయన కొరారు. అనంతరం నూతన ఆర్టిజన్ ఐర్య కార్యచరణ సమితి కార్యవర్గంను ఎన్నుకోవడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఆర్టిజన్ ఐక్య కార్య చరణ సమితి అధ్యక్షులుగా ఇ. నాగరాజు, ఉపాధ్యక్షులుగా సిహెచ్ సురేష్, టి. నర్సింలు, కార్యదర్శిగా లక్ష్మినారాయణ, కోషాధికారిగా డి. మల్లేశం, ముఖ్యకార్యదర్శిగా సిహెచ్ శేఖర్, డి. యాదుల్లా, కార్యవర్గ సభ్యులుగా విష్ణువర్ధన్ రెడ్డి, నర్సింలు, కిష్టాగౌడు, వెంకటేశం, కె.రాములు, పి.మల్లేశం, కె. నాబ్యా. టి. ప్రభాకర్, ఎ. కుమార స్వామి, శ్రీకాంత్ తదితరలు కలరు.



సమస్యలను పరిషా ్కరించాలంటు ఆందోళన చేసిన తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఆర్టిజన్ ఐక్య కార్యచరణ సమితి నూతన కార్యవర్గం



రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

## రోడ్డు పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

**హత్నూర డిసెంబరు 15, ప్రభాతవార్త:** హత్నూర మండలంలోని నాగుల్‌దేవుల పల్లిలో చేపట్టిన సిసిరోడ్డు పనులను స్థానికశాసన సభ్యులు సి.హెచ్ మదన్‌రెడ్డి గురువారం ప్రారంభించారు. సుమారు ఇరవవైలక్షలతో చేపడుతున్న అబివృద్ధి పనులలో భాగంగా చేపట్టిన సిసి రోడ్డు పనులను స్థానిక జడ్పీటిసి అంజనేయులు, ఎంపిపి వి.నర్సింలు, సర్పంచ్ సుజాతసుధాకర్, ఎంపిటిసి వెంకటయ్యలతో కలిసి ప్రారంభించారు. ఈసందర్బంగా నియోజవర్గంలోని ప్రతిగ్రామ పంచాయతీకి ఇరవైలక్షల చొప్పున అబివృద్ధి పనులకు ముఖ్యమంత్రి ప్రత్యేకంగా ఎస్‌డిఎఫ్ నిధులు మంజూరు చేశారని అన్నారు. రోడ్డులేని గ్రామాలకు రోడ్ల నిర్మాణం కోరకు చేసిన ప్రతిపాదనలకు అనుగుణంగా నిధులు మంజూరు చేశారని అన్నారు.కార్యాక్రమంలో మండల టిఆర్‌సెస్ అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి హత్నూర సోసైటి చైర్మేన్ దుర్గారెడ్డి,ఎంపిటిసిలు కిషన్‌రావు, వెంకట్‌రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు బుచ్చిరెడ్డి,కిషోర్, మహ్మద్ గౌస్,మధు,అజ్జు,సుధాకర్ దితరులు పాల్గోన్నారు.

## రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి
### -ఆర్ఐ హన్మంత్‌రెడ్డి



ముక్తాపూర్‌లో రెవిన్యూ సదస్సును నిర్వహిస్తున్న దృశ్యం

**నాగల్‌గిద్ద, డిసెంబరు 15, ప్రభాతవార్త:** రైతులు గ్రామాల్లో నిర్వహించే రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ హన్మంత్‌రెడ్డి సూచించారు. గురువారం మండలంలోని ముక్తాపూర్‌లో రెవిన్యూ సదస్సు నిర్వహించారు. రెవిన్యూ అధికారులు అందిస్తున్న సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పట్టాపాసుపుస్తకాల్లో తప్పులు దొర్లి ఉంటే రెవిన్యూ సదస్సుల్లో సరిచేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రైతులు జ్ఞానేశ్వర్, నర్సింలు ముదిరాజ్, జూనియర్ అసిస్టెంట్ శంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కేతకిని దర్శించుకున్న కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి



కేతకిలో కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తిని సన్మానిస్తున్న అర్చకులు

**ఝరాసంగం, డిసెంబరు 15, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఝరాసంగంలో పార్వతీదేవి సమేతంగా కొలువుండి నిత్యపూజలందుకుంటున్న శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి ఆలయాన్ని బుధవారం రాత్రికి కర్ణాటక హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి కుటుంబ సమేతంగా స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎస్‌కే పాటిల్ దంపతులను ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలుకగా ఆలయంలో జంగమ స్వాములు మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అంతకు ముందు ఆలయ ఆవరణలోని అమృతగుండలో పాదప్రక్షాళన చేసుకున్నారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ జంగములు న్యాయమూర్తి కుటుంబ సభ్యులకు ఆశీర్వచనాలు చేసి తీర్థ ప్రసాదాలు అందచేశారు. అనంతరం ఆలయ ఆవరణలో న్యాయమూర్తి దండపతులను ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం

**శివ్వంపేట, డిసెంబర్ 15 ప్రభాతవార్త:** మండలంలోని బాధిత కుటుం బాలకు జిల్లా ఆర్థిక ప్రణాళిక సంఘం సభ్యులు, స్థానిక జెడ్పీటీసీ సభ్యు లు పబ్బా మహేష్‌గుప్త గురువారం సొంత డబ్బులను అందించి నేనున్నా నని భరోసా ఇచ్చారు. శివ్వంపేట గ్రామానికి చెందిన మంగళి యాదగిరి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసు కున్న జెడ్పీటీసీ సభ్యులు మహేష్‌గుప్త వెంటనే యాదగిరి ఇంటికి వెళ్లి పరామర్శిస్తూ తన వంతు సహాయంగా 5 వేల రూపాయల ఆర్థిక సహా యాన్ని అందించారు. శివ్వంపేట సర్పంచి పత్రాల శ్రీనివాస్‌గౌడ్, ఉప సర్పంచి పద్మ వెంకటేష్, వార్డు సభ్యులు వంజరి కొండల్, పోచాగౌడ్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు రవి నాయక్, గిరిజన నాయకులు కిషన్ నాయక్, సామ్య నాయక్, గోపాల్ నాయక్, బాల్‌సింగ్ నాయక్, శంకర్ నాయక్, తౌర్యా నాయక్, ధన్‌సింగ్ నాయక్, విఠల్ నాయక్ పాల్గొన్నారు.



గోడపత్రిక విడుదుల చేస్తున్న దృశ్యం

## రక్త, అవయవదానంపై గోడ పత్రిక విడుదల

**రామాయంపేట, డిసెంబర్ 15, ప్రభాతవార్తః** రక్త, అవయవదాన ప్రచార గోడపత్రికను లయన్స్ అంతర్జాతీయ అధ్యక్షులు లయన్ బ్రియన్ ఈ శిహన్ విడుదల చేశారు. లయన్స్ అంతర్జాతీయ సంస్థ 320-డి ఆధ్వర్యంలో రక్త, అవ యవ, శరీరదానంల ఆవశ్యకతను ప్రస్తుత పరిస్థితుల్లో, సమాజములో తెలియచేసే ప్రచార కార్యక్రమంలు నిర్వహిస్తూ, రక్త, అవయవదాన సేకరణకు విశేషకృషి చేస్తున్న జిల్లా చైర్మెన్ లయన్ డాః ఏలేటి రాజశేఖర్‌రెడ్డిని హైదరాబాద్‌లోని ఇంజనీర్స్ ఇన్‌స్టిట్యూట్‌లో జరిగిన తెలంగాణలోని 8 లయన్స్ జిల్లాల ఘాట్ నాయకుల నాయకత్వ శిక్షణా శిబిర సమావేశంలో లయన్స్ అంతర్జాతీయ అధ్యక్షుడు లయన్ బ్రియాన్ ఈ శిహన్ గోడప్రతికను విడుదల చేసి, అభినందించి, సేవలను కొనియాడారు. లయన్స్ ఏరియా కో ఆర్డినేటర్ లయన్ డాః జి. బాబురావు, లయన్ జి.గోవిందరాజ్, బి.వి. బన్సల్, సూర్యారాజ్‌లు లయన్స్ క్లబ్‌ల ద్వారా గ్రామీణ ప్రాంతాలలో పనిచేయడానికి 50 ఈ.సి.జి. మెషిన్‌లను లయన్స్ ఐ మరియు హార్ట్ ఫౌండేషన్ ద్వారా అందజేయడం జరిగిందన్నారు. అలాగే లయన్స్ ఏరియా లీడర్ లయన్ ఆర్. సునీల్‌కు మార్, లయన్ జి.శ్రీనివాస్‌రెడ్డిలు లయన్స్ క్లబ్‌లలో నూతన సభ్యులను చేర్చుకుని సమాజంలో ఆర్తులకు విరివిగా సేవలను అందించాలని దిశ నిర్దేశం చేశారు. ముఖ్యంగా ఆరోగ్య శిబిరాలను నిర్వహించి, వారికి అన్నప్రసాద వితరణ చేయాలని సూచించారు. ఉప గవర్నర్‌లు లయన్ పి.లక్ష్మి, లయన్ నగేష్ పంపాటి, లయన్ ఏ.అమర్నాథ్‌రావు, నర్సింహారాజ్, సూర్యనారాయణ, గాంగా శంకర్ విజయరంగ, కోటిరెడ్డితో పాటు వివిధ జిల్లాలలోని కాబినెట్ సభ్యులు పాల్గొని రాజశేఖర్‌రెడ్డి సేవలను అభినందించారు.

## జిల్లా జట్టుకు ఎంపికైన విద్యార్థిని మధుప్రియ



విద్యార్థిని మధుప్రియను అభినందిస్తున్న పాఠశాల యాజమాన్యం

**సంగారెడ్డి మున్సిపాలిటీ, డిసెంబర్ 15, ప్రభాతవార్త:** 32వ సబ్ జూనియర్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొని సంగారెడ్డి జిల్లా కబడ్డీ జట్టుకు సంగారెడ్డిలోని సెయింట్ ఆంథోనీస్ పాఠశాల విద్యార్థిని మధుప్రియ ఎంపికైందని పాఠశాల డైరెక్టర్ సాల్మన్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలు ఈ నెల 16 నుంచి 19 వరకు మంచిర్యాల జిల్లాలో జరుగుతాయని ఆయన తెలిపారు. జిల్లా జట్టుకు ఎంపికైన విద్యార్థినీ మధుప్రియను పాఠశాల అసిస్టెంట్ డైరెక్టర్ విజయ్‌కుమార్‌రెడ్డి, ప్రిన్సిపల్ కరుణాకర్‌రెడ్డి, జయబాలరెడ్డి, వైస్ ప్రిన్సిపల్ అరుణారెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## టిబి లేని గ్రామంగా తీర్చిదిద్దడంలో అందరూ భాగస్వాములు కావాలి: శ్రీనివాస్ పిలుపు

**సంగారెడ్డి బ్యూరో, డిసెంబర్ 15, ప్రభాతవార్త:** టిబి లేని గ్రామంలో తీర్చి దిద్దడంలో అందరూ భాగస్వాములు కావాలని టిబి కంట్రోల్ సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. గురువారం బ్రేకింగ్ ది బర్రీయర్స్ ప్రాజెక్ట్ వారి ఆధ్వర్యంలో ఆరూర్ గ్రామంలో నిక్షయ్ గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఇందులో గ్రామ సర్పంచ్ వార్డు మెంబర్లు, ఆర్ఎంపీ డాక్టర్లు, స్వయం సహాయక సంఘాల మహిళలు, స్కూల్ సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, గ్రామపెద్దలు, డిస్టిక్ టిబి కంట్రోల్ ఆఫీస్ సిబ్బంది, బ్రేకింగ్ ది బర్రీయర్స్ ప్రాజెక్ట్ సిబ్బంది పాల్గొని టిబి లేని గ్రామంగా తీర్చిదిద్దడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి చర్చించారు. గ్రామ పెద్దలు పలు సలహాలు, సూచనలు చేశారు. గ్రామ సర్పంచ్ గ్రామంలో టిబి పరీక్షల కోసం ఒక ఎక్రే క్యాంప్‌ను నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్రేకింగ్ ది బర్రీయర్స్ ప్రాజెక్టు యజమాన్యం, డాక్టర్ కార్తికేయన్, శ్రావణ బాల, పరస పురుషోత్తం, అరుణ గ్రామ సర్పంచ్ మధు, పంచాయతీ సెక్రెటరీ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## అనుమానాస్పదస్థితిలో మహిళ మృతి

**కొల్చారం, డిసెంబర్ 15 ప్రభాతవార్త:** అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి చెందిన సంఘటన గురువారం కొల్చారం మండలం చిన్నఘనపూర్ గ్రామ శివారులో వెలుగు చూసింది. గ్రామానికి చెందిన జోగిన బైండ్ల గౌరవ్వ(45) గ్రామ శివారులోని పొలంలో అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. గౌరవ్వ మృతదేహం ప్రక్కన మద్యం సీసా, అన్నం కవర్లు, కళ్ళు కవర్లు, ప్లాస్టిక్ గ్లాస్‌లు పడి ఉండటంతో ఆమె మృతి పలు అనుమానాలకు తావిస్తుంది. గురువారం ఉదయం పొలం పనులకు వెళ్లిన రైతులు ఆమె మృతదేహాన్ని గమనించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలాన్ని కొల్చారం ఎస్ఐ సార శ్రీనివాస్‌గౌడ్ సందర్శించారు. గౌరవ్వ మృతిపై గ్రామస్థులు అనుమానాలు వ్యక్తం చేయడంతో మెదక్ నుండి క్లూస్ టీం, జాగిలాలను రప్పించి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మృతురాలి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం శవాన్ని మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించారు.

# గెలుపు-ఓటమిలు సహజమే.. ఆటలో సామర్థ్యం ప్రదర్శించాలి
## ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

**కౌడిపల్లి, డిసెంబర్ 15, ప్రభాతవార్త:** క్రీడలో ఆటగాళ్లకు గెలుపు-ఓటమిలు సహజమే అయినప్పటికి ఆటగాళ్లు తమ ఆటలో సామర్థ్యంను ప్రదర్శించాలని నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి పేర్కొన్నారు. గురు వారం నాడు మండల పరిధిలోని రాయిలాపూర్ గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో యూత్ సంఘాలతో నిర్వహిస్తున్న క్రికెట్ టౌర్నమెంట్‌ను ప్రారంభించడానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరైనారు. ముందుగా క్రికెట్ ఆటగాళ్ల పరిచయం చేసుకున్న తర్వాత ఎమ్మెల్యే స్వయంగా క్రికెట్ బ్యాట్ పట్టి క్రికెట్ ఆటను ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు క్రికెట్ ఆటను ఆటగానే చూడాలని, ఎవరు ఆవేశంలోనై కోట్లాటలు చేసుకోవద్దని ఆయన హితువు పల్కినారు. క్రికెట్ ఆటతో శరీరాధారుఢ్యత, మేధాశక్తిని పెంపోందించ వచ్చన ఆయన తెలిపారు. అనంతరం గ్రామానికి విచ్చేసి, క్రికెట్ టౌర్నమెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యేను గ్రామ సర్పంచ్ కుర్మ శేఖులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అలాగే మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు చిలుముల వెంకటేశ్వర్లు రెడ్డి, ఎంపిపి రాజు నాయక్, పార్టీ అధ్యక్షులు సార రామాగౌడులను గ్రామస్థులు శాలువాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో వీరి తోపాటు మండల కోఆప్షన్ మెంబర్ మహమ్మద్ హైమద్, సార కిషోర్ గౌడు, అమర్ సింగ్, క్రికెట్ క్రీడాకారులు తదితరలు పాల్గొన్నారు.



క్రికెట్ టౌర్నమెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి



పటేల్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పిస్తున్న బిజెపి నేతలు

## సర్దార్ వల్లభాయ్ పటేల్ సేవలు చిరస్మరణీయం
### బిజెపి మండల అధ్యక్షుడు కోణం విఠల్

**పెద్దశంకరంపేట, డిసెంబర్ 15 ప్రభాతవార్త:** భారతదేశ తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని బీజేపీ మండల అధ్యక్షుడు కోణం విఠల్ అన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దేశ వ్యాప్తంగా 540 సంస్థానాలను భారత దేశంలో విలీనం చేసిన గొప్ప వ్యక్తి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని కొనియాడారు. నిజాం మెడలు వంచి హైదరాబాద్ సంస్థానానికి విముక్తి కల్పించిన మహానీయుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ ప్రధానకార్యదర్శి మంగలి కృష్ణ, ఓబీసీ అధ్యక్షులు శ్రావణ్, కృష్ణ, సుభాష్ నాయక్, సంగమేశ్వర్, శ్రీనివాస్, అనిల్, సాయిలు పాల్గొన్నారు.

## సర్దార్ పటేల్‌కు ఘన నివాళులు



పటేల్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

**మెదక్, డిసెంబర్ 15, ప్రభాతవార్త:** బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా స్వాతంత్ర్య ఉద్యమంలో, దేశ ప్రజల సంక్షేమం కోసం అనేక సాంఘీక ఉద్యమాలను చేపట్టిన మహానియుడు, ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని బిజెపి మండల అధ్యక్షుడు పోగుల రాజు అన్నారు. గురు వారం చిన్నశంకరంపేట పట్టణంలోని సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతి సందర్భంగా అధ్యక్షుడు పోగుల రాజు ఆధ్వర్యంలో సర్దార్ పటేల్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత ప్రజలకు సమాన స్వేచ్ఛ అందించాలని పరితపించిన మానవతా మూర్తి పటేల్ అని అన్నారు. కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు, ఆకుల రాజు, నాయకులు వనం నర్సింలు, వెంకన్న, మధు, భూపాల్, రాజుయాదవ్, యాదగిరి, రవి తదితరులు పాల్గోన్నారు.

## రోడ్లకు నిధుల మంజూరుపై జెడ్పీటీసీ హర్షం

**శివ్వంపేట, డిసెంబర్15 ప్రభాతవార్త:** నర్సాపూర్ నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు కావడం పట్ల ఆర్థిక ప్రణాళిక సంఘం జిల్లా సభ్యులు, జెడ్పీటీసీ పబ్బా మహేష్‌గుప్త హర్షం వ్యక్తం చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రభుత్వం గ్రామ గ్రామాన బీటీ రోడ్లను అభివృద్ధి చేయడమే కాకుండా సీసీ రోడ్లు నిర్మించి అభివృద్ధి చేసిందన్నారు. ఉసిరికపల్లి, పాంబండ, పోతులబొగుడు, గోమారం మీదుగా సంగారెడ్డి జిల్లా అనంతారం చౌరస్తా వరకు డబుల్ రోడ్డు మంజూరైందని, శివ్వంపేట పెద్ద చెరువు కట్ట నుండి ఉన్న పిల్లుట్ల, రత్నాపూర్, కొత్తపేట గ్రామాలకు ఉన్న బీటీ రోడ్డు అభివృద్ధికి అవసరమైన నిధులను ఎమ్మెల్యే మదన్‌రెడ్డి సహకారంతో ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. వీటన్నింటికీ టెండర్లు పిలిచారని, త్వరలోనే రోడ్లన్నింటినీ బాగు చేయిస్తామని మహేష్‌గుప్త తెలిపారు. మండలంలోని గిరిజన తండాకు బీటీ రోడ్ల నిర్మాణానికి 9.83 కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయని, పనులు కూడా వీలైనంత త్వరలోనే మొదలవుతాయని ఆయన అన్నారు. నర్సాపూర్ నియోజకవర్గంలోని రోడ్ల అభివృద్ధికి, గిరిజన తండాల రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన సీఎం కేసీఆర్, రాష్ట్ర మంత్రులు కేటీఆర్, తన్నీరు హరీష్‌రావు, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ వాకిటి సునితారెడ్డిలకు శివ్వంపేట మండల ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్న మహేష్‌గుప్త అన్నారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు వై. రమణాగౌడ్, సర్పంచి పి. శ్రీనివాస్‌గౌడ్, ఉప సర్పంచి ఆర్. పద్మా వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## ఈ నెల 28న సదరం శిబిరం

**సంగారెడ్డి బ్యూరో, డిసెంబర్ 15, ప్రభాతవార్త:** ఈ నెల 28న సదరం శిబిరం నిర్వహించనున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గాయత్రీ దేవి గురువారం ఒక ప్రకటలో తెలిపారు. ప్రతినెల మూడవ మంగళవారం నిర్వహించు సదరం శిబిరాన్ని డిసెంబర్ 4వ బుధవారం ( ఈ నెల 28న) సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహిస్తారని పేర్కొన్నారు. సంబంధిత స్లాట్స్ ఈనెల 20న కేటాయించడం జరుగుతుందన్నారు. అభ్యర్థులు మీసేవ ద్వారా స్లాట్స్ బుక్ చేసుకొని సదరం శిబిరంకు హాజరుకావాలని ఆమె తెలిపారు.

## గౌస్ సే ఆజం దస్తగిరి దర్గాను దర్శించుకున్న ఎమ్మెల్యే



దర్గాను దర్శించుకుంటున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

**హత్నూర, డిసెంబర్ 15, ప్రభాతవార్త:** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని ముచ్చర్ల గ్రామంలో గౌస్ సే ఆజం దస్తగిరి దర్గాను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే మదన్‌రెడ్డి వివిధ గ్రామాల వారిగా సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ అన్ని వర్గాలకు, కుల మతాల బేధాలు లేకుండా అన్ని కులాలకు అతీతంగా అభివృద్ధి చేయడమే మా ప్రభుత్వ లక్ష్యం అని ముచ్చర్ల గ్రామంలో పాతకాలం మసీదు దర్గాకు అభివృద్ధి కొరకు 5 లక్షల రూపాయలు మజీద్ అభివృద్ధి కొరకు మంజూరు చేస్తున్నామని తెలిపారు. జెడ్పీటీసీ ఆంజనే యులు, ఎంపీపీ వావిలాల నర్సింలు, పిఎసిఎస్ చైర్మన్ దుర్గారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు రాజేందర్, రైతుబంధు కో- ఆర్డినేటర్ బుచ్చిరెడ్డి, సర్పంచ్‌లు ఎంపీటీసీలు, మండల నాయకులు కిషోర్, కృష్ణ, ఎండి గౌస్, అజ్మత్, అజ్జు, ఆసీఫ్, మజీద్ పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి మహాపడిపూజ

**హత్నూర, డిసెంబర్ 15, ప్రభాతవార్త:** హత్నూర మండలం బడంపేట గ్రామంలో కన్నె స్వామి సురేందర్‌రెడ్డి స్వగృహంలో అయ్యప్ప స్వామి మహాపడిపూజ మహోత్సవ కార్యక్రమానికి గురువారం నాడు భక్తిశ్రద్ధలతో నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యేతో పాటు లేబర్ వెల్ఫేర్ బోర్డ్ చైర్మన్ దేవేందర్‌రెడ్డి ఎంపీపీ వావిలాల నర్సింలు, జెడ్పిటీసీ ఆంజనేయులు, పిఎసిఎస్ చైర్మన్ దుర్గారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, బుచ్చిరెడ్డి అయ్యప్ప స్వాములు భక్తుల ఆధ్వర్యంలో మహాపడి పూజ మహోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించడం జరిగింది.



మహాపడి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

## ఉప్పల్ సర్కిల్‌లో అనుమతికి విరుద్ధంగా నిర్మించిన అక్రమ నిర్మాణాలు కూల్చివేత



ఉప్పల్ ఆనంద్‌నగర్ కాలనీలో అక్రమ నిర్మాణాలు కూల్చివేస్తున్న మున్సిపల్ సిబ్బంది

**ఉప్పల్, డిసెంబరు 15 ప్రభాతవార్త :** ఉప్పల్ డివిజన్ పరిధిలోని ఆనంద్‌నగర్ కాలనీలో అనుమతికి విరుద్ధంగా నిర్మించిన పలు నిర్మాణాలను గురువారం మున్సిపల్ అధికారులు కూల్చివేశారు. ఎసిపి వెంకటరమణ, టిపిఎస్ మౌనిక ఆధ్వర్యంలో పలువురు మున్సిపల్ సిబ్బంది పాల్గొని అనుమతికి విరుద్ధంగా నిర్మించిన కట్టడాలను పాక్షికంగా తొలగించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ అనుమతి లేకుండా చేపట్టే నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఆనంద్‌నగర్‌లో అనుమతికి విరుద్ధంగా నిర్మించినట్లు ఫిర్యాదులు రావడంతో కూల్చివేతలు చేపట్టినట్లు తెలిపారు. సెట్‌బ్యాక్ లేకుండా అనుమతి లేకుండా నిర్మాణాలు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్ రాజు, సిబ్బంది లక్ష్మణ్, విజయ్, రవి ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రాల చెరువు నుండి ఆర్‌సిఐ రోడ్డు పక్కకు డిసిఎం అడ్డా తరలింపు



డిసిఎం అడ్డాను ప్రారంభించిన మేయర్ దుర్గ తదితరులు

**సరూర్‌నగర్, డిసెంబర్ 15 ప్రభాతవార్త:** మీర్‌పేట్ కార్పొరేషన్‌లోని బాలాపూర్ చౌరస్తా సమీపంలో మంత్రాల చెరువు పక్కన ఉన్న ఆర్‌సిఐ రోడ్డుకు ఓ పక్కన డిఫెన్స్ ప్రహరీగోడను ఆనుకొని ఉన్న స్థలంలో నూతనంగా ఏర్పాటు చేసిన డిసిఎం అడ్డా గురువారం ప్రారంభమైంది. మంత్రాల చెరువు స్థలంలో చాలా కాలంగా డిసిఎం అడ్డా ఉంటున్న ప్రాంతంలో కార్పొరేషన్‌తరపున కొత్తగా వీధివ్యాపారుల షాపింగ్‌కాంప్లెక్స్ నిర్మాణం తలపెట్టిన నేపథ్యంలో మంత్రి సబితా ఇంద్రారెడ్డి చేసిన సూచనల మేరకు డిసిఎం యజమానులు, డ్రైవర్లు ఆర్‌సిఐ రోడ్డు పక్కస్థలంలోకి అడ్డాను తరలించడానికి అంగీకరించారు. ఈ నేపథ్యంలో మేయర్ ముడావత్ దుర్గ దీప్‌లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, టీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్‌రెడ్డి పలువురుకార్పొరేటర్లు, టీఆర్ఎస్ నాయకులు, డిసిఎం యజమానులు, డ్రైవర్లతో కలిసి డిసిఎం అడ్డాకు భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిసిఎం యజమానులు, డ్రైవర్లు మంత్రి సబితా ఇంద్రారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ చిట్టి నాగేశ్వర్‌రావు, డిఇఇ గోపినాథ్, టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అర్కల కామేష్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ దిండు భూపేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి జె.శ్రీనివాస్ నాయక్, కార్పొరేటర్లు వేముల నర్సింహ, నందకుమార్, గజ్జెల రాంచందర్, నవీన్ గౌడ్, కో-ఆప్షన్‌సభ్యులు పల్లె జంగయ్యగౌడ్, రజాక్, సిద్దాల పెద్ద బీరప్ప, నాగరాజు, అంజయ్య, డిసిఎం అసోసియేషన్ అధ్యక్షుడు మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అస్మాన్‌ఘడ్ విద్యుత్ కార్యాలయంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



క్రిస్మస్ సంబురాల్లో పాల్గొన్న ఎస్ఇ రహమాన్, డిఇలు

**మలక్‌పేట, డిసెంబరు 15 ప్రభాతవార్త:** మలక్‌పేట అస్మాన్ ఘడ్ విద్యుత్‌కార్యాలయం ఆవరణలో ఉద్యోగులు, కార్మికుల ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సౌత్ జోన్ ఎస్ఇ రహమాన్, అస్మాన్‌ఘడ్, చంపాపేట డిఇలు హనుమంతరెడ్డి, సురేష్‌లు విచ్చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ అందరి జీవితాలలో వెలుగులు నింపాలన్నారు. అదే విధంగా రాక్ చర్చి పాస్టర్ బిషప్ తిమోతి మాట్లాడుతూ యేసు బోధనలు సదా అనుసరణీయమన్నారు. అనంతరం కేక్ కట్ చేసి సంబురాలు నిర్వహించి పలు గీతాలను భక్తులు ఆలపించారు. నిర్వాహకులు జయపుత్ర, తైసిన్, జెఎఓ విజయ్, సిటి 9 నాయుడు నాయక్, సిటి 3 లింగయ్యగౌడ్, సబ్ ఇంజనీర్ విజయ్, రాము, దాస్, పవన్ రాజశేఖర్‌ల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అధికారులు అజయ్‌కుమార్, సత్యనారాయణ, లింగయ్యగౌడ్, నెహ్రూనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పొంగుతున్న డ్రైనేజీలు పట్టించుకోని అధికారులు



పొంగుతున్న డ్రైనేజీలను పరిశీలిస్తున్న ఉపేందర్‌రెడ్డి తదితరులు

**ఎల్.బి.నగర్, డిసెంబర్ 15 ప్రభాతవార్త :** డ్రైనేజీ పొంగిపొర్లి ప్రజలు ఇబ్బందిపడుతున్న పట్టించుకునే నాథుడే కరువయ్యాడని రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకుడు చిలుక ఉపేందర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆర్కే పురం డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ లో డ్రైనేజీ పొంగిపొర్లుతుండడంతో రోడ్డు పై మురుగునీరు కారణంగా ఆ ప్రాంతం పూర్తిగా దుర్గంధంగా మారిందని యూత్ కాంగ్రెస్ నాయకుడు కళ్యాణ్ ఉపేందర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లాడు. అందుకు స్పందించిన ఉపేందర్ రెడ్డి వెంటనే అక్కడికి వెళ్లి పరిస్థితిని పరిశీలించి అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యను వివరించారు. సూపర్ వైజర్ అక్కడికి చేరుకొని త్వరలోనే సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తలాటి రమేష్ నేత, మహేశ్వరం నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నానవాల జ్ఞానేశ్వర్‌యాదవ్, శేఖర్‌ముదిరాజ్, భాస్కర్ నాయక్, ప్రేమ్ నాయక్, కళ్యాణ్, అష్రఫ్, రవి నాయక్, శ్రావణ్, జహంగీర్, శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రూ. 1కోటి 50లక్షలతో బాక్స్ డ్రైన్ పనులు : ఎమ్మెల్యే మైనంపల్లి



బాక్స్‌డ్రైన్ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మైనంపల్లి

**నేరెడ్‌మెట్ డిసెంబర్ 15 ప్రభాతవార్త:** మల్కాజిగిరి నియోజకవర్గంలోని డివిజన్లను పూర్తిస్థాయిలో చేస్తానని ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలోని వినాయక్‌నగర్ డివిజన్ వినాయక్‌నగర్ రోడ్ నెంబర్ 8,9,10,11లలో రూ.1కోటి50లక్షలతో నూతనంగా చేపట్టిన బాక్స్‌డ్రైన్ పనులను ఆయన కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి, అధికారులు, నాయకులతో కలిసి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ప్రజలుఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించడమే తన లక్ష్యమన్నారు. ప్రజలు తనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ముచేయకుండా వారికోసం నిరతంరం పాటు పడతానన్నారు. అంతేకాకుండా నియోజకవర్గ పరిధిలోని డివిజన్లలో అభివృద్ధి పనులు పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ లక్ష్మణ్, డీఇ లౌక్య, ఏఈ సత్యలక్ష్మి, నాయకులు పిట్ల శ్రీనివాస్, జీఎన్‌వి సతీష్ కుమార్, గుండా నిరంజన్, డివిజన్ అధ్యక్షులు ఓం ప్రకాష్, ఫరీద్, ప్రభాకర్, బాలక్రిష్ణ, సంతోష్, రాందాస్, మోహన్‌రెడ్డి, పేపర్‌శ్రీను కాలనీ వాసులు పాల్గొన్నారు. అనంతరం వినాయక్‌నగర్‌లో జరుగుతున్న సీసీ రోడ్డు పనులను ఈఈ లక్ష్మణ్, డీఇ లౌక్య, ఏఇ సత్యలక్ష్మిలతో కలసి పరిశీలించారు.

## విద్యుత్ స్తంభాలు, వీధి దీపాల ఏర్పాటు చేయాలి : నవజీవన్‌రెడ్డి



అధికారులకు వినతిపత్రం అందిస్తున్న కార్పొరేటర్ నవజీవన్‌రెడ్డి

**హయత్‌నగర్, డిసెంబర్ 15 ప్రభాతవార్త:** పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా విద్యుత్ సంబంధిత సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకోవాలని హయత్‌నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి అధికారులకు సూచించారు. గురువారం హయత్‌నగర్‌లో జీహెచ్ఎంసీ విద్యుత్ విభాగం ఆధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ హయత్‌నగర్ డివిజన్‌లో కాలనీలు విస్తరిసున్నాయని, పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా విద్యుత్ స్తంభాలు, దీపాలు ఏర్పాటు చేయాలన్నారు. కాలనీలలో చీకటి కారణంగా స్నాచింగ్, పాములవంటి వాటితో ప్రమాదం ఉందన్నారు. శివారు కొత్తకాలనీలలో సర్వే నిర్వహించి అవసరమైన చోట విద్యుత్ స్తంభాలు, వీధి దీపాలను ఏర్పాటుచేయాలని కోరారు. కార్యక్రమంలో డీఈఈ పుణ్య నాయక్, ఏ ఈ దివ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉప్పల్ సర్కిల్ జలమండలి జిఎంగా పి.సంతోష్‌కుమార్

**ఉప్పల్, డిసెంబరు 15 ప్రభాతవార్త :** ఉప్పల్ జలమండలి జిఎంగా పి.సంతోష్‌కుమార్ నియమితులైయ్యారు. ఇక్కడ జలమండలి జిఎంగా పనిచేస్తున్న జాన్‌షరీఫ్ రెడ్‌హిల్స్‌కు బదిలీకాగా, జలమండలి ప్రధాన కార్యాలయంలో జిఎంగా పనిచేస్తున్న పి.సంతోష్‌కుమార్‌ను ఉప్పల్ సర్కిల్‌కు బదిలీ చేస్తూ ఆదేశాలు జారీచేశారు. శుక్రవారం కొత్త జిఎం సంతోష్ కుమార్ బాధ్యతలు స్వీకరిస్తారని అధికారులు తెలిపారు. గతంలో ఖైరతాబాద్, నారాయణగూడ తదితర ప్రాంతాల్లో సంతోష్‌కుమార్ బాధ్యతలు నిర్వహించారు. ఉప్పల్ జలమండలి జిఎంగా పనిచేసిన జాన్‌షరీఫ్ మూడేళ్లపాటు ఉప్పల్ సర్కిల్ ప్రజలు సుదీర్ఘ సేవలు అందించారు. పలు కాలనీలకు కొత్త నీటి పైప్‌లైన్లు వేయడంతోపాటు, డ్రైనేజీ వ్యవస్థ అధునీకరణకు ఆయన చర్యలు తీసుకున్నారు. కొత్త జిఎం సంతోష్‌కుమార్‌కు పలువురు సిబ్బంది అభినందనలు తెలిపారు.

## దారి దోపిడీలకు పాల్పడిన ఇద్దరు నిందితుల అరెస్ట్

**ఉప్పల్, డిసెంబరు 15 ప్రభాతవార్త :** అర్ధరాత్రి విధులు ముగించుకుని ఇంటికి వస్తున్న సాఫ్ట్‌వేర్ ఉద్యోగులను బెదిరించి సెల్‌పోన్లు తీసుకుని పరారైన ఇద్దరు నిందితులతో పాటు, వాటిని తీసుకున్న మరో వ్యక్తిని ఉప్పల్ పోలీసులు గురువారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఎస్ఐ వెంకట్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఉప్పల్‌లోని ప్రవేటు హస్టల్‌లో నివసించే పెద్దిరెడ్డి సంతోష్ సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. అయితే గతనెల 29వ తేదిన ఉదయం 4.30 గంటల సమయంలో విధులు ముగించుకుని ఇంటికి తిరిగి వస్తుండగా తార్నాక లాలాపేటకు చెందిన కొవ్వూరి అభిలాష్ 22, అలుగడ్డ బావికి చెందిన అబ్దుల్ రవూఫ్ 24లు ఉప్పల్ మహంకాళి వైన్స్ వద్ద సంతోష్‌ను అడ్డుకుని అతని వద్ద ఉన్న సెల్‌పోన్ తీసుకుని పరారైనట్లు తెలిపారు. దీంతో బాధితుడు ఉప్పల్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో విచారణ జరిపి నిందితులను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. గతంలో అభిలాష్‌పై మేడిపల్లి పిఎస్‌లో కేసు ఉన్నట్లు తెలిపారు. రాత్రి వేళ్ల బైక్‌లపై తిరుగుతూ విధులు ముగించుకుని వస్తున్న పలువురినుంచి సెల్‌పోన్లు చోరీ చేసినట్లు తెలిపారు. వీరి వద్ద నుంచి రెండు సెల్‌పోన్లు, రెండు బైక్‌లు స్వాధీనం చేసుకున్నామని, వీటివిలువ సుమారు రూ.లక్షన్నర ఉంటుందని తెలిపారు. ఈ మేరకు ఉప్పల్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు బండి సంజయ్ తలపెట్టిన ఐదవ విడత ప్రజా సంగ్రామ యాత్ర సందర్భంగా కరీంనగర్ ఎస్ఆర్ఆర్ కాలేజీలో తలపెట్టిన ముగింపు సభకు మహేశ్వరం నియోజకవర్గం నుండి బిజెపి ఇంఛార్జి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందెల శ్రీరాములు యాదవ్ ఆధ్వర్యంలో పలువురు తరలివెళ్లారు. (సరూర్‌నగర్, ప్రభాతవార్త)

## సమస్యల పరిష్కారానికి చర్యలు: కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి



సమస్యలు పరిశీలిస్తున్న కార్పొరేటర్ రాజశేఖర్‌రెడ్డి

**సైదాబాద్, డిసెంబరు 15 ప్రభాతవార్త:** లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి డివిజన్ పరిధిలోని గ్రీన్ పార్క్‌కాలనీ, లింగోజిగూడ ఓల్డ్ విలేజిలో గురువారం కాలనీ వాసులతో కలిసి పర్యటించి స్థానిక సమస్యలు పరిశీలించారు. గ్రీన్‌పార్క్‌కాలనీ రోడ్డు నెం.2,3,4లలో దోమలు వ్యాప్తి చెందకుండా సంబంధిత సిబ్బందిని పిలిపించి రసాయనిక పౌడర్‌ను చల్లించారు. రోడ్డు పక్కన ఉన్న మట్టి కుప్పలను తొలగించాలని శానిటేషన్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఇ వెంకటేషం తదితరులు పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములు సేవలు మరువలేనివి : వాసవి క్లబ్



విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వాసవి క్లబ్ సభ్యులు

**వనస్థలిపురం,డిసెంబరు 15 ప్రభాతవార్త:** అమరజీవి పొట్టి శ్రీరాములువర్ధంతిని పురస్కరించుకుని వనస్థలిపురం వాసవి క్లబ్ ఆధ్వర్యంలో రైతు బజార్ వద్ద గల పొట్టి శ్రీరాములు విగ్రహానికి క్లబ్ సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వనస్థలిపురం జడ్‌పిహెచ్ఎస్‌లో ఈ నెల 13వ తేదీన విద్యార్థులకు నిర్వహించిన వ్యాస రచన పోటీలలో 40 మంది విజేతలకు నగదు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ అధ్యక్షుడు శ్యాంసుందర్‌రావు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు చేసిన సేవలు మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో ఇంటర్‌నేషనల్ ఉపాధ్యక్షుడు విట్టా దూరయ్య, మర్యాల చంద్రమౌళిగుప్త, డిస్ట్రిక్ట్ కేబినేట్ సెక్రటరీ ఆలేటి రవికుమార్, రీజినల్ సెక్రటరీ అత్తులూరి మల్లికార్జునరావు, బాదం జగదీశ్వర్, ప్రధానోపాధ్యాయురాలు దుర్గాలత, అధ్యాపకులు శోభ, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య చరిత్రను తిరగ రాయనున్న బీఆర్ఎస్ : ఉప్పల



కెసిఆర్‌కు అభివాదం చేస్తున్న ఉప్పల శ్రీనివాస్‌గుప్తా

**ఎల్.బి.నగర్, డిసెంబర్ 15 ప్రభాతవార్త :** దేశ రాజకీయాల్లో రాబోయే రోజుల్లో ప్రబలమైన శక్తిగా గులాబీ పార్టీ అవతరిస్తుందని రాష్ట్ర పర్యాటక శాఖ అభివృద్ధి చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా పేర్కొన్నారు. ఢిల్లీలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన సందర్భంగా గురువారం ఢిల్లీలో ముఖ్యమంత్రి కేసీఆర్ ని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ గడ్డ మరో ప్రజాస్వామ్య చరిత్రకు శ్రీకారం చుట్టేందుకు కెసిఆర్ నాయకత్వంలో సిద్ధమవుతుందన్నారు.తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి అభివృద్ధి పథంలో నడిపిస్తున్న కెసిఆర్ దేశంలో గుణాత్మక మార్పుకోసం జాతీయ రాజకీయాల్లోకి ప్రవేశిస్తున్నారన్నారు.

## మత్తు పదార్థాలు, మద్యపాన నిషేధంపై శిక్షణ కార్యక్రమం



శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న కృష్ణారెడ్డి, సూర్యప్రకాష్‌రావు

**మలక్‌పేట, డిసెంబరు 15 ప్రభాతవార్త:** మత్తు పదార్థాలు, మద్యపాన నిషేధంపై మూడు రోజుల పాటు రంగారెడ్డి జిల్లా న్యూ హోప్ అసోసియేషన్ స్టేట్ లెవల్ కోఆర్డినేషన్ ఏజెన్సీ ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమాలను ప్రగతినగర్‌లోని డాన్ బాస్‌కో నవజీవన్ రిహాబిలిటేషన్ సెంటర్‌లో నిర్వహించారు. నేషన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సోషల్ డిఫెన్స్, కేంద్ర సామాజిక న్యాయ, సాధికారత మంత్రిత్వ శాఖ న్యూఢిల్లీ సహకా రంతో సంస్థ ప్రధాన కార్యదర్శి కోమలి కృష్ణారెడ్డి పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమానికి 8 జిల్లాలలోని ఎన్జీవోలలో విధులు నిర్వహిస్తున్న వైద్యుల, జీఎన్ఎంలు హాజరు కాగా ఐఎంహెచ్, ఉస్మానియా, గాంధీ వైద్య కళాశాలలకు చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్స్, మాస్టర్ ట్రైనర్ సూర్యప్రకాష్‌రావులు శిక్షణనిచ్చారు. శిక్షణలో పాల్గొన్న వారికి సర్టిఫికేట్లు, రిసోర్స్ మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా యువత మత్తు, మద్య పానీయాలకు బానిస కావద్దన్నారు. ఈ కార్యక్రమంలో సంజీవ్‌కుమార్, సిద్దేశ్వర్, బాబు జోసఫ్, శ్రవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ సబ్ స్టేషన్ పరిధిలో నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

**ఉప్పల్, డిసెంబరు 15 ప్రభాతవార్త :** ఉప్పల్ సబ్‌స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం విద్యుత్ మరమ్మతులు చేపడుతున్న దృష్ట్యా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఎఇ దొంతుల శ్రీనివాస్ తెలిపారు. ఉప్పల్ భగాయత్‌లోని అవుట్‌డోర్ సబ్ స్టేషన్ వార్షిక నిర్వహణలో భాగంగా శుక్రవారం ఉదయం పది గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. ఉప్పల్ హెచ్ఎండిఏ భగాయత్, సరస్వతికాలనీ, భగాయత్‌కాలనీ, శాంతినగర్, విజయపురికాలనీ, న్యూ విజయపురికాలనీ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ అసౌకర్యాన్ని గమనించాలని సూచించారు.

## ఘనంగా సర్దార్ వల్లబాయ్ పటేల్ వర్ధంతి వేడుకలు



పటేల్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న కార్పొరేటర్ శ్రీవాణి

**రామంతాపూర్, డిసెంబరు 15 ప్రభాతవార్త :** ఉక్కుమనిషి సర్దార్‌వల్లబాయ్‌పటేల్ వర్ధంతి వేడుకలు గురువారం ఉప్పల్ సర్కిల్ పరిధిలో ఘనంగా నిర్వహించారు. రామంతాపూర్ ప్రధాన రహదారిలోని సర్దార్ వల్లబాయ్‌పటేల్ విగ్రహానికి గురువారం కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావ్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ సర్దార్ వల్లబాయ్ పటేల్ దేశానికి చేసిన సేవలు మరువలేనివన్నారు. ఉక్కుమనిషిగా పేరొందిన సర్దార్ వల్లబాయ్‌పటేల్ దేశానికి ఎంతో ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు బండారు వెంకట్రావ్, కార్యదర్శి సంకూరి కుమారస్వామి, సీనియర్ నాయ కులు ముత్తినేని జగదీష్, వులుగొండ నారాయణదాసు, వేముల వెంకట్‌రెడ్డి, రాపోలు మహేందర్, తాళ్ల మంగ, కందకట్ల దయానందరెడ్డి, రవి, లింగం, పలుగుల అంజయ్య, నరసింహారావు, శివ బన్వారా తదితరులు పాల్గొన్నారు.

## సింధు యాదవ్‌ను ఆదర్శంగా తీసుకోవాలి : లింగాల నాగేశ్వర్‌రావు



సింధుయాదవ్‌ను సన్మానిస్తున్న లింగాల నాగేశ్వరరావు

**ఎల్.బి.నగర్, డిసెంబర్ 15 ప్రభాతవార్త:** ఉత్తరప్రదేశ్ డెహ్రాడూన్‌లో ఐఎఫ్ఎస్ శిక్షణ పూర్తి చేసుకొని ఢిల్లీ ప్రధాన మంత్రి కేంద్ర కార్యాలయంలో అసిస్టెంట్ సెక్రటరీగా పదవి బాధ్యతలు స్వీకరించబోతున్న గడ్డిఅన్నారం మాజీ కౌన్సిలర్ బద్దుల వెంకటేష్‌యాదవ్ కూతురు బత్తుల సింధు యాదవ్ ని గురువారం ఎల్బీనగర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లింగాల నాగేశ్వర్‌రావు నివాసంలో ఆయన శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ మన ప్రాంతానికి చెందిన విద్యార్థిని ఢిల్లీ ప్రధానమంత్రి కార్యాలయంలో బాధ్యతలు నిర్వహించడం గర్వంగా ఉందన్నారు. సింధు యాదవ్‌ను నేటి విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో లింగాల రాహుల్ గౌడ్, శ్రీలత, ఐషాని, లింగాల నరేందర్ గౌడ్, వెంకటేష్ గుప్తా, బురుగుల రామేశ్వర్ గౌడ్, లింగాల నర్సింగ్ గౌడ్, లింగాల కిషోర్, అంజన్ కుమార్ గౌడ్, గుల్లపల్లి రామకృష్ణ, వజీర్ సతీష్ గౌడ్, బద్రి అనిల్, గంజి సతీష్, తన్నీరు చిరంజీవి, గంజి విజయ్, శశి అమిత్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్‌లో జరిగిన పెళ్లి వేడుకల్లో పాల్గొన్న సిఎం సతీమణి శోభ



ఉప్పల్‌లో జరిగిన పెళ్లి వేడుకల్లో పాల్గొన్న సిఎం సతీమణి శోభ, కార్పొరేటర్ బన్నాల గీత తదితరులు

**ఉప్పల్, డిసెంబరు 15 ప్రభాతవార్త :** ఉప్పల్ సర్కిల్ చిలుకానగర్ డివిజన్ రాఘవేంద్రనగర్ కాలనీలో జరిగిన పెళ్లి వేడుకల్లో సిఎం కెసిఆర్ సతీమణి శోభ పాల్గొన్నారు. రాఘవేంద్రనగర్ కాలనీలో నివసించే జోగినపల్లి శ్రీనివాస్‌రావు, శ్రవంతిల కుమార్తె వైష్ణవి పెళ్లి కూతురు వివాహ వేడుకలలో ఆమె పాల్గొని కుటుంబ సభ్యులతో ఆనందంగా గడిపారు. స్థానిక కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ సిఎం కెసిఆర్ సతీమణిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబ సభ్యులతో కలిసి అక్కడే భోజనం చేశారు. సిఎం కెసిఆర్ ప్రవేశపెట్టిన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ వంటి పథకాలు పేదలకు ఎంతో ఉపయోగపడుతున్నాయని పేర్కొన్నారు. చిలుకానగర్‌లో పెళ్లి వేడుకలకు రావడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టిఆర్ఎస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.

## 18సంలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు తీసుకోవాలి : ఎమ్మెల్యే



ఓటరు దరఖాస్తు ఫారాన్ని అందిస్తున్న ఎమ్మెల్యే మైనంపల్లి

**నేరెడ్‌మెట్, డిసెంబర్ 15 ప్రభాతవార్త:** 18సంలు నిండిన ప్రతిఒక్కరు ఓటరు కార్డులో తమ పేరును నమోదు చేసుకోవాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన మంత్‌రావు పేర్కొన్నారు. గురువారం నియోజకవర్గ పరిధిలోని వినాయక్ నగర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన ఓటరు నమోదు కేంద్రంలో ఆయన పాల్గొని ఓటరు నమోదు ఫారాలను అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ భవిష్యత్తు నేటి యువతపై ఆధారపడి ఉందని, దానికి 18 సంలు నిండిన ప్రతిఒక్కరు ఓటు హక్కు తీసుకోవాలని సూచించారు. ఓటర్లు తలుచుకుంటే దేశ రాజకీయాన్ని పూర్తిగా మారుస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పిట్ల శ్రీనివాస్, జీఎన్‌వి సతీష్,గుండా నిరంజన్, డివిజన్ అధ్యక్షులు సూరి, ఫరీద్, ప్రభాకర్‌రెడ్డి, బాలక్రిష్ణ గుప్తా, సంతోష్, రాందాస్, మోహన్‌రెడ్డి, పేపర్ శ్రీను, భాస్కర్, పిట్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## రూ.10.65 కోట్ల అభివృద్ధి పనులకు బడంగ్‌పేట కౌన్సిల్ ఆమోదం : మేయర్ పారిజాత



తీర్మాణాన్ని ఆమోదించిన మేయర్, కార్పొరేటర్లు

**సరూర్‌నగర్, డిసెంబర్ 15 ప్రభాతవార్త:** బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని డివిజన్లలో రూ.10.65 కోట్లతో చేపట్టే వివిధ అభివృద్ధి పనులకు సంబంధించిన తీర్మాణాలను కౌన్సిల్‌ఆమోదించింది. గురువారం మధ్యాహ్నం మేయర్ చిగిరింత పారిజాతనర్సింహారెడ్డి అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మేనేజర్ నాగేశ్ అభివృద్ధి పనులకు సంబంధించిన తీర్మాణాన్ని ప్రవేశపెట్టగా సభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. కాగా ఈ కౌన్సిల్ సమావేశంలో డివిజన్ల వారీగా కార్పొరేటర్లు అదే విధంగా కో-ఆప్షన్ సభ్యులు స్థానికసమస్యలను కౌన్సిల్‌దృష్టికి తెచ్చారు. ఈ మేరకు స్పందించిన మేయర్ పారిజాత మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. అయితే సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి వాటిని తీర్చే విధంగా అధికారులు సహకరించాలని ఆమె కోరారు. డివిజన్లలోని పలు కాలనీల్లో తాగు నీటి పైప్‌లైన్లను ఏర్పాటు చేస్తున్నామనీ సదరు పనులు పూర్తి అయిన తర్వాత డ్రైనేజీ, రోడ్లసమస్యలను తీర్చడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఇబ్రాం శేఖర్, కమీషనర్ కృష్ణమోహన్‌రెడ్డి, డిఇఇలు అశోక్‌రెడ్డి, జ్యోతి, హెచ్ఎండబ్ల్యూఎస్ అధికారులు, పలువురు కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు అండ ఇంద్రన్న ట్రస్ట్ : పట్లోళ్ల కార్తీక్ రెడ్డి

**ఎల్.బి.నగర్, డిసెంబర్ 15 ప్రభాతవార్త :** నిరుపేదలకు అండగా నిలుస్తామని పటోళ్ల ఇంద్రారెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి తెలిపారు. సరూర్‌నగర్‌కు చెందిన ఉద్యమ కారిణి సుధ కూతురుకు ఎంబీబీఎస్‌లో సీటు రావడంతో ఫీజు నిమిత్తం లక్షరూపాయలను ఇంద్రన్న ట్రస్ట్‌చైర్మన్ ఆధ్వర్యంలో కార్తీక్‌రెడ్డి గురువారం సుధకు లక్ష రూపాయల చెక్కును అందజేశారు. ఇటీవల ఓ కార్యక్రమంలో కలిసిన విద్యార్థిని వెన్నెలను మంత్రి సబితా ఇంద్రారెడ్డి అభినందించారు. ఫీజుకు సంభందించి మంత్రి సబిత దృష్టికి తీసుకురాగా అందుకు స్పందించిన మంత్రి వెంటనే సహాయాన్ని ప్రకటించారు. ఈ మేరకు ఫీజుకు సంభందించిన లక్ష రూపాయల చెక్‌ను ఇంద్రన్న ట్రస్ట్‌చైర్మన్ కార్తీక్‌రెడ్డి సుధకు అందజేసారు.

## నేటి నుండి హరిహర క్షేత్రంలో ధనుర్మాస ఉత్సవాలు

**మలక్‌పేట, డిసెంబరు 15 ప్రభాతవార్త :** మలక్‌పేట పల్టాన్ లోని శ్రీ హరిహరక్షేత్రంలో ధనుర్మాస ఉత్స వాలు ఈ నెల 16వ తేదీనుండి జనవరి 14వ తేదీవరకు జరుగుతాయని ఆలయచైర్మన్ సూగూరు రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం శ్రీ అండాళ్ అమ్మవారికి తిరుమంజనం మహోత్సవం, అనంతరం శనివారం నెల రోజులపాటు ధనుర్మాసాన్నిపురస్కరించుకుని ప్రతిరోజు ఆరాధన అలంకారం, ధనుర్మాస అర్చనలు, నివేదన, సాయంత్రం తిరుప్పావై ప్రబంధ సేవాకాలము, మంగళ శాసనము, పాశుర విన్నపము, తీర్థప్రసాద గోష్టి జరుగుతుందని వివరించారు. జనవరి 2వ తేదీన వెంకటేశ్వరస్వామి అభిషేకం, వైకుంఠ ద్వారదర్శనం, 11వ తేదీన ధర్మకుడారై పాశురం, గోదాదేవికి నిరాటోత్సవం, 108 గంగాళాల అక్కాల పడిశల్ ప్రసాదనివేదన, 14వతేదీన శ్రీ గోదాకళ్యాణం తదితర పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు మంగళగిరి శ్రీనివాసాచార్యులు, కాసుల చంద్రశేఖరశర్మ, ఇఒ రంగాచారి, సభ్యులు శెట్టి విజయ్‌కుమార్, ముత్యాల అశోక్‌కుమార్, సరాపు శ్రీహరి, వనం సత్యేందర్, రొడ్డ రమేష్, రేణుఅగర్వాల్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కృషి : చెకోలేకర్ శ్రీనివాస్



చెకోలేకర్‌ను అభినందిస్తున్న నాయకులు, కార్యకర్తలు

**మలక్‌పేట, డిసెంబరు 15 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ విజయంకోసం నాయకులు, కార్యకర్తలు కృషిచేయాలని టిపిసిసి ప్రధానకార్యదర్శి చెకోలేకర్ శ్రీనివాస్ పేర్కొన్నారు. టిపిసిసి ప్రధాన కార్యదర్శిగా నియమితులైన సందర్భంగా సలీంనగర్ లోని ఆయన నివాసంవద్దకు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు వచ్చి ఆయనకు పుష్పగుచ్ఛాలను అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని మరింత పటిష్టపరచడానికి కృషి చేస్తామన్నారు. వచ్చే ఎన్నికలలో అధిక సీట్లు సాధించి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మహేష్, సాయిరాం, నాగరాజ్‌గౌడ్, మధు, కళ్యాణ్, శివ, యాదిలాల్, రక్షిత్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యలపై అధికారులతో కార్పొరేటర్ శాంతిశేఖర్ చర్చలు



విద్యుత్ అధికారులతో మాట్లాడుతున్న శాంతిశేఖర్

**నాచారం, డిసెంబర్ 15 ప్రభాతవార్త:** నాచారం డివిజన్ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో వీదిదీపాల సమస్య లేకుండా చూడాలని స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్, కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ఆమె నాచారంలో ఎలక్ట్రిసిటీ ఏఈ ప్రత్యూష సమావేశమయ్యారు. అవసరమైన చోట నూతన పోల్స్‌ను వేయించాలని సూచించారు. కార్యక్రమంలో కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.